


# EVENING EDITION

# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com

4 PM
www.suryaa.com
శనివారం
03 ఆగస్టు 2024
పేజీలు: 02


PARIS 2024

## మెడల్స్ టేబుల్

| దేశం | బంగారం | వెండి | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| చైనా | 13 | 9 | 9 | 31 |
| ఫ్రాన్స్ | 11 | 12 | 13 | 36 |
| ఆస్ట్రేలియా | 11 | 6 | 5 | 22 |
| అమెరికా | 9 | 18 | 16 | 43 |
| బ్రిటన్ | 9 | 10 | 8 | 27 |
| జపాన్ | 8 | 4 | 6 | 18 |
| ఇండియా | 0 | 0 | 3 | 3 |



## 12 ఏళ్ల తర్వాత కలిసిన ధోనీ, జోగీందర్

2007 టీ20 వరల్డ్ కప్‌ను భారత్‌కు అందించడంలో అప్పటి కెప్టెన్ ధోనీ, ఆఖరి ఓవర్ బౌలింగ్ వేసిన జోగీందర్ శర్మ కీలక పాత్ర పోషించారు. తామిద్దరం తాజాగా కలిశామని జోగీందర్ శర్మ తన ఇన్‌స్టాలో తెలిపారు. 'చాలా కాలం తర్వాత నిన్ను కలవడం సంతోషంగా ఉంది మహీ. సుమారు పన్నెండేళ్ల తర్వాత మీట్ కావడం చాలా విచిత్రంగా ఉంది' అని క్యాప్షన్ ఇచ్చారు. జోగీందర్ ప్రస్తుతం హరియాణాలో డీఎస్పీగా పనిచేస్తున్నారు.



# కమలా హారిస్‌తో డిబేట్‌కు ఓకే చెప్పిన ట్రంప్

అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ 5న జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగుతున్నారు. అదేవిధంగా డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ పేరు కూడా ఖరారైంది. ఈ నేపథ్యంలో కమలా హారిస్‌తో ముఖాముఖి చర్చకు ట్రంప్ ఓకే చెప్పారు. సెప్టెంబర్ 4న వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌తో ప్రెసిడెన్షియల్ డిబేట్ నిర్వహించాలని ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు ట్రంప్ అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు. సెప్టెంబర్ 4 బుధవారం నాడు కమలా హారిస్‌తో డిబేట్ చేయడానికి ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు తాను అంగీకరించినట్లు ట్రంప్ తెలిపారు. గతంలో ఏబీసీలో బైడెన్‌తో చర్చ జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఆ డిబేట్ అనంతరం బైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు పేర్కొన్నారు.

కాగా, జూన్ 27న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రాట్ల అభ్యర్థి జో బైడెన్ మధ్య డిబేట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ చర్చలో ఇరువురు నేతలూ ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ఇక ఈ డిబేట్‌లో ట్రంప్‌దే పైచేయిగా కనిపించింది. దీంతో బైడెన్‌కు సొంత పార్టీ నుంచే విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అధ్యక్ష రేసు నుంచి తాను వైదొలుగుతున్నట్లు బైడెన్ ప్రకటించారు. అదే సమయంలో డెమోక్రాట్ల అభ్యర్థిగా ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ బరిలోకి వచ్చారు. ఈ క్రమంలో ట్రంప్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని కూడా ప్రకటించారు. కానీ ట్రంప్ మాత్రం అందుకు అంగీకరించలేదు. డెమోక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని అధికారికంగా నిర్ణయించే వరకూ వేచి చూస్తానని వెల్లడించారు. ఈ క్రమంలో నిన్న కమలా హారిస్‌ను అధ్యక్ష అభ్యర్థిగా డెమోక్రాటిక్ పార్టీ ఖరారు చేసింది. దీంతో హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ సై అన్నారు.



## తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

- ఎస్సీ అభివృద్ధిశాఖ కమిషనర్- టీకే శ్రీదేవి
- మునిసిపల్‌శాఖ ఉపకార్యదర్శి- ప్రియాంక
- హెచ్‌ఎండీఏ ఎండీ- చంద్రశేఖర్ రెడ్డి
- మార్క్‌ఫెడ్ ఎండీ- శ్రీనివాస్ రెడ్డి
- విపత్తుల నిర్వహణ విభాగం సంయుక్త కార్యదర్శి- ఎస్.హరీశ్
- వాణిజ్య పన్నులశాఖ కమిషనర్- రిజ్వీ(అదనపు బాధ్యతలు)
- మార్కెటింగ్ శాఖ డైరెక్టర్- ఉదయ్ కుమార్(అదనపు బాధ్యతలు)




## గోల్డ్ మెడల్ విన్నర్‌కు.. రింగ్ తొడిగి ప్రపోజ్ చేసిన చైనా షట్లర్..

పారిస్ ఒలింపిక్స్‌లో అరుదైన ఘటన చోటుచేసుకున్నది. చైనా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హువాంగ్ యాకింగ్.. మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్నది. అయితే చైనా బృందంలోని మరో బ్యాడ్మింటన్ క్రీడాకారుడు లియూ యుచెన్ ఆమెకు ప్రపోజ్ చేశాడు. మెడల్ సెర్మనీ సమయంలో.. తన జేబుల్లో ఉన్న రింగు తీసి ప్రపోజ్ చేశాడు. ఆ టైంలో కాస్త సిగ్గుపడిన ష్లర్ హువాంగ్ .. ఆ తర్వాత ఓకే చెప్పేసింది. మోకాళ్లపై కూర్చుని లియూ యుచెన్ తనను పెళ్లి చేసుకోవాలని కోరారు. ప్రపోజల్‌కు ఎస్ చెప్పిన ఆమె.. ఆనందభాష్పాల్ని రాల్చారు.

## బోల్డ్ గా కనిపించనున్న సమంత

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న సమంత.. గత కొంతకాలంగా బాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న సంగతి తెలిసిందే. ఆమె హీరోయిన్ గా నటించిన సిటాడెల్ అనే వెబ్ సిరీస్ త్వరలో విడుదల కాబోతోంది. దీనికి సంబంధించిన టీజర్ ఇవాళ విడుదల ఈ సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మారింది. సిటాడెల్ హనీ బన్నీ అనే టైటిల్ తో.. సిటాడిల్ అనే ఇంగ్లీష్ వెబ్ సిరీస్ కి స్పిన్ ఆఫ్ గా.. ఈ వెబ్ సిరీస్ తెరకెక్కనుంది. ఇందులో వరుణ్ ధావన్ హీరోగా నటించారు. యాక్షన్ థ్రిల్లర్ గా ప్రేక్షకులు ముందుకు రాబోతున్న ఈ వెబ్ సిరీస్ త్వరలో ప్రైమ్ వీడియోలో విడుదల కాబోతోంది. తాజాగా ముంబైలో నిర్వహించిన ఒక ఈవెంట్లో ఈ వెబ్ సిరీస్ టీజర్ తో పాటు నవంబర్ 7న విడుదల అవుతుంది అంటూ.. విడుదల తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. ఒకటిన్నర నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్ లో వరుణ్ ధావన్ సమంత ఇద్దరూ చేసిన స్టంట్స్ వైరల్ గా మారాయి. అంతేకాకుండా ఇందులో చాలానే బోల్డ్ సన్నివేశాలు కూడా ఉన్నాయి అని టీజర్ చూస్తేనే తెలుస్తోంది.



## 358కు పెరిగిన వయనాడ్ మృతుల సంఖ్య

# అత్యాధునిక సాంకేతికతతో గాలింపు

కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. మంగళవారం తెల్లవారుజామున మెప్పాడి సమీపంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అధికారిక సమాచారం మేరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 358కు పెరిగింది. ఇంకా 281 మంది ఆచూకీ దొరకలేదు. శిథిలాల కింద ఉన్నవారిని గుర్తించేందుకు అత్యాధునిక



సాంకేతికతను వినియోగిస్తున్నారు. డ్రోన్‌లు, థర్మల్ స్కానర్‌ల ద్వారా గాలిస్తున్నారు. ముండక్కైలో కొట్టుకుపోయిన ఓ దుకాణం దగ్గర శిథిలాల కింద జీవం ఉండొచ్చని థర్మెల్ స్కానర్ అప్రమత్తం చేసింది. అయితే, 3 మీటర్ల లోతులో, ఐదు గంటల పాటు వెతికినా మనిషి ఆనవాళ్లు దొరకలేదు. మరోవైపు, పశ్చిమ కనుమలలోని 56,800 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పర్యావరణపరంగా సున్నితమైనదని పేర్కొంటూ కేంద్రం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. వయనాడ్‌లో కొండచరియల విధ్వంసానికి గురైన 13 గ్రామాలు కూడా దీని పరిధిలో ఉన్నాయి. పర్యావరణ సున్నిత ప్రాంతాలకు సంబంధించి తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్‌పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోగా తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. కేరళలో 9993.7 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని సున్నిత ప్రాంతంగా పేర్కొంది. అదేవిధంగా హహారాష్ట్రలో 17,340, కర్ణాటకలో 20,668, తమిళనాడులో 6,914, గోవాలో 1,461, గుజరాత్‌లో 449 చదరపు కిలోమీటర్ల ప్రాంతం దీని కిందకు వస్తుందని తెలిపింది. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనకు సంబంధించి నేషనల్ సెంటర్ ఫర్ ఎర్త్ సైన్స్ స్టడీస్ విశ్రాంత శాస్త్రవేత్త సోమన్ కీలక విషయాలు వెల్లడించారు. ఈ విపత్తులో ఎక్కువగా నష్టం జరిగిన ముండక్కై, చూరల్‌మల ప్రాంతాలు నది ఒడ్డున ఉన్నాయని చెప్పారు. గతంలో ఇక్కడ కొండచరియలు విరిగి నదిలో పడి ఉండవచ్చని, అలా నదీ ప్రవాహం దిశ మారగా ఏర్పడిన ప్రాంతంపైనే ఇప్పుడు ఇండ్లు, దుకాణాలు వెలిశాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఐటీఆర్ దాఖలులో సరికొత్త రికార్డు




2023-24కు సంబంధించి జులై 31 నాటికి 7.28 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఐటీ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు ఇదే అత్యధికమని పేర్కొంది. గతేడాది 6.77 కోట్లతో పోలిస్తే ఈసారి దాదాపు 50 లక్షల రిటర్నులు అధికంగా దాఖలైనట్లు తెలిపింది. కొత్త పన్ను విధానంలో 5.27 కోట్ల ఐటీఆర్, పాత విధానంలో 2.01 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయంది. మొత్తం రిటర్నుల్లో 58.57 లక్షల మంది తొలిసారి ఐటీఆర్ ఫైల్ చేశారని వెల్లడించింది.

## గ్రహాంతరవాసికి గుడి కట్టి పూజలు

దేవుళ్లకు గుడి కట్టడం సహజం. ఇటీవల అభిమాన నటీనటులు, పేరెంట్స్, భార్య, పిల్లల జ్ఞాపకార్థమూ ఆలయాలు కడుతున్నారు. అయితే తమిళనాడులోని సేలంలో సిద్ధర్ అనే వ్యక్తి అగస్త్య మహర్షితో పాటు ఏలియన్‌కు గుడి కట్టి పూజలు చేస్తున్నారు. శివుడు ప్రపంచాన్ని సృష్టించిన తర్వాత గ్రహాంతరవాసులు పుట్టారని, ఈ విషయాన్ని అగస్త్యుడు గ్రంథాలలో రాశారని అతను చెబుతున్నారు. అందుకే విగ్రహం ప్రతిష్ఠించి పూజిస్తున్నానని తెలిపారు.



సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# బృంద తెలుగు వెబ్ సిరీస్ రివ్యూ




స్టార్ బ్యూటీ త్రిష తొలిసారి నటించిన వెబ్ సిరీస్ బృంద ఎట్టకేలకు ఓటీటీ ప్లాట్ ఫామ్ సోనీ లివ్ లో నేడు స్ట్రీమింగ్ కి వచ్చేసింది. చాలారోజులుగా ఆసక్తిని క్రియేట్ చేస్తున్న ఈ వెబ్ సిరీస్ ఎలా ఉందో రివ్యూలో చూద్దాం. హైదరాబాద్ లో పోలీస్ సూపరింటెండెంట్ అయిన బృంద(త్రిష) ఓ వ్యక్తి మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించడంతో అనుమానం వ్యక్తం చేస్తుంది. ఆమె ఈ కేసును ఇన్వెస్టిగేట్ చేసేందుకు నిశ్చయించుకుంటుంది. ఈ ఇన్వెస్టిగేషన్ లో ఆమెకు పలు మరణాలకు గల వాస్తవాలు తెలుస్తాయి. వీటన్నింటినీ ఒక హంతకుడు చేస్తున్నాడని ఆమె కనుగొంటుంది. అసలు ఈ మరణాల వెనకాల ఉన్నది ఎవరు? అతడు ఈ హత్యలు ఎందుకు చేస్తున్నాడు..? ఈ కేసును బృంద అంత ఆసక్తిగా ఎందుకు ఇన్వెస్టిగేట్ చేస్తుంది? వీటన్నింటికీ సమాధానమే బృంద వెబ్ సిరీస్. తన తొలి వెబ్ సిరీస్ కోసం కథ ఎంపికలో త్రిష చాలా తెలివిగా వ్యవహరించింది. ఓ చక్కటి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ను ఎంచుకోవడం ఆమె బెస్ట్ ఛాయిస్. నిజాయితీగల పోలీస్ ఇన్స్పెక్టర్ గా త్రిష చాలా అలవోకగా నటించింది. అన్ని రకాల ఎమోషన్స్ ను తన పాత్రలో త్రిష చక్కగా క్యారీ చేసింది. రవీంద్ర విజయ్ కూడా సారథి అనే పాత్రలో చక్కటి పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇన్వెస్టిగేషన్ లో భాగంగా త్రిషకు ఎల్లప్పడూ సాయం చేసే పాత్రలో అతడు నటించాడు. ఆనంద్ సామి పర్ఫార్మెన్స్ కూడా సాలిడ్ గా ఉంది. అతడి ఎక్స్ ప్రెషన్స్ ఈ వెబ్ సిరీస్ కి మరింత డెప్త్ ను తీసుకొచ్చాయి.రాకెందు మౌళి, ఇంద్రజిత్, జయప్రకాశ్ లు కూడా మంచి నటనను కనబరిచారు. మిగతా నటీనటులు కూడా తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఈ వెబ్ సిరీస్ మొదలవడంతోనే ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంటుంది. మొదటి నాలుగు ఎపిసోడ్స్ ఆడియెన్స్ లో ఆసక్తిని క్రియేట్ చేస్తాయి. స్క్రీన్ ప్లే, సస్పెన్స్, ప్రతి ఎపిసోడ్ చివర్లో వచ్చే మలుపులు చక్కగా ఉండటంతో దీనిని మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా చక్కగా కుదిరింది. ఈ వెబ్ సిరీస్ లోని హింసాత్మక సన్నివేశాలు కొన్ని వర్గాల ఆడియెన్స్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఇంప్రెస్ చేయకపోవచ్చు. చాలా ఎపిసోడ్స్ లో స్క్రీన్ ప్లే బలంగానే ఉంటుంది. కానీ, కొన్ని సీన్స్ చాలా నెమ్మదిగా సాగడం ఒకింత చిరాకును తెప్పిస్తాయి. హంతకుడి ఫ్లాష్ బ్యాక్ పై ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లుగా అనిపిస్తుంది. ఈ సీన్స్ ను కుదించి ఉండవచ్చు. విలన్ ఎవరో రివీల్ అయ్యాక, దర్శకుడు కథను కాస్త స్పీడుగా తీసుకెళ్లాల్సింది. హంతకుడి మోటో ఏమిటో చక్కగా చూపెట్టారు. కానీ, కొన్ని సీన్స్ లో ఎమోషనల్ ఇంపాక్ట్ ముఖ్యంగా చివరి ఎపిసోడ్ లో ఇంకాస్త బలంగా ఉండాల్సింది. ఈ వెబ్ సిరీస్ 8 కాకుండా 6 ఎపిసోడ్స్ గా కుదించి ఉంటే మరింత ప్రభావవంతంగా ఉండేది. ఈ వెబ్ సిరీస్ కి పనిచేసిన సాంకేతిక విభాగం పనితీరు బాగుంది. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్, నిర్మాణ విలువలు చాలా చక్కగా ఉన్నాయి. ఎడిటింగ్ ఇంకాస్త బెటర్ గా ఉండాల్సింది. చాలా సీన్స్ ను ట్రిమ్ చేసి ఉండాల్సింది. దర్శకుడు సూర్య మనోజ్ వంగల ఓ మంచి థ్రిల్లింగ్ ఎక్స్పీరియెన్స్ ను ఈ వెబ్ సిరీస్ తో అందించాడు. పద్మావతి మల్లడి స్క్రీన్ ప్లే చాలా ఇంప్రెసివ్ గా సాగింది. ఓవరాల్ గా ఇటీవల రిలీజైన వెబ్ సిరీస్ లలో బృంద ది బెస్ట్ అని చెప్పొచ్చు. ఎంగేజింగ్ క్రైమ్ థ్రిల్లర్ గా ఇది ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. త్రిష, ఆనంద్ సామి, ఇంద్రజిత్ రవీంద్ర విజయ్ ల అద్భుత పర్ఫార్మెన్స్ తో పాటు సూర్య మనోజ్ వంగల దర్శకత్వం ఈ వెబ్ సిరీస్ ను ఆసక్తికరంగా మలిచింది. కొన్ని అభ్యంతకర సన్నివేశాలు, లాంగ్ రన్ టైమ్, కొన్ని ల్యాగ్ సీన్స్ మినహాయిస్తే.. క్రైమ్ థ్రిల్లర్స్ ఇష్టపడేవారికి బృంద ఓ చక్కటి ఛాయిస్ అని చెప్పాలి.



## అమెరికాకు బయలుదేరిన సీఎం రేవంత్

సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు తెల్లవారుజామున అమెరికాకు బయలుదేరారు. ఆయన వెంట ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ శాంతికుమారి సహా పలువురు అధికారులు ఉన్నారు. పెట్టుబడుల నిమిత్తం న్యూజెర్సీ, న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, శాన్‌ఫ్రాన్సిస్కో ప్రాంతాల్లో వీరు పర్యటించనున్నారు. అక్కడి నుంచి రెండు రోజుల పర్యటనకు దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు వెళ్లి తిరిగి ఈ నెల 14న రాష్ట్రానికి రానున్నారు.



## జులైలో శ్రీవారి హుండీ ఆదాయం రూ.125 కోట్లు

తిరుమల శ్రీవారిని జులైలో 22.13 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని ఈవో శ్యామలరావు తెలిపారు. హుండీ ఆదాయం రూ.125 కోట్లు లభించిందన్నారు. అలాగే 1.04 కోట్ల లడ్డూలను విక్రయించామన్నారు. అక్టోబర్ 4 నుంచి 12 వరకు జరిగే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల పనులను సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఆగస్టు 15-17 మధ్య పవిత్రోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.




## బీమాపై జీఎస్టీని తొలగించాలి: మమత

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు, ప్రీమియంపై 18 శాతం జీఎస్టీని ఉపసంహరించుకోవాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. బీమాపై పన్ను ప్రజా వ్యతిరేక నిర్ణయమని, దీన్ని సమీక్షించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. ఊహించని కష్ట సమయాల్లో ఆర్థిక భద్రత అందించడం జీవిత, ఆరోగ్య ఇన్సూరెన్స్ ప్రాథమిక లక్ష్యమని తెలిపారు. వీటిపై పన్నుల వల్ల సామాన్యులు బీమాకు దూరమవుతారని చెప్పారు.


## మనూ భాకర్ హ్యాట్రిక్ మిస్

### 25మీ పిస్తోల్ ఈవెంట్‌లో నాలుగో స్థానం



షూటర్ మనూ భాకర్.. పారిస్ ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ మెడల్స్ కొట్టే అవకాశాన్ని చేజార్చుకున్నది. మెగా ఈవెంట్‌లో టాప్ ఫామ్‌లో ఉన్న ఆ షూటర్ .. ఇవాళ జరిగిన 25మీటర్ల పిస్తోల్ ఈవెంట్‌లో తృటిలో కాంస్య పతకాన్ని మిస్ చేసుకున్నది. ఈ గేమ్స్‌లోనే మూడవ మెడల్ అందుకునే అవకాశాన్ని కోల్పోయింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటికే మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్, మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్లలో మనూ భాకర్ కాంస్య పతకాలు సాధించిన విషయం తెలిసిందే. ఇవాళ జరిగిన 25 మీటర్ల పిస్తోల్ ఈవెంట్ ఫైనల్‌లో.. మనూ భాకర్ పతకం కోసం తీవ్ర ప్రయత్నం చేసింది. మనూ, హంగేరియన్ షూటర్ మధ్య ఎలిమినేషన్ రౌండ్ జరిగింది. హ్యాట్రిక్‌తో చరిత్ర సృష్టించే అవకాశాన్ని మనూ తృటిలో మిస్సైంది. 5 షాట్ టార్గెట్‌లో మనూ కేవలం మూడింటిని షూట్ చేసింది. అయితే ఎలిమినేషన్ రౌండ్‌లో హంగేరికి చెందిన షూటర్ వెరోనికా మేజర్ 4 హిట్స్ కొట్టింది. 33 పాయింట్లతో కొరియా క్రీడాకారిణి జిన్ యాంగ్ తొలి స్థానంలో ఉండగా, ఫ్రాన్స్ షూటర్ కామిల్లీ జెడ్‌జివిస్కీ రెండవ స్థానంలో, వెరోనికా మూడవ స్థానంలో నిలిచారు.

## రాష్ట్రంలో డెంగ్యూ పంజా.. ఈ జిల్లాల్లోనే ఎక్కువ కేసులు



రాష్ట్రంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ఒక్క జులైలోనే 800 కేసులు నమోదైనట్లు వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో 2,071 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి 33 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో లారా వ్యాప్తి ఎక్కువగా ఉందని ప్రకటించింది. దోమల వ్యాప్తి జరగకుండా అన్ని జిల్లాల్లో అధికారులు చర్యలు చేపట్టారు.

## గుంటూరులో ప్రబలిన విష జ్వరాలు



గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో విష జ్వరాలు వేగంగా విజృంభిస్తున్నాయి. తుమ్మపూడి గ్రామంలో తీవ్రం జ్వరం, కీళ్ల నొప్పులతో వందలాది బాధితులు అస్వస్థతకు గురయ్యారు. ఈ మేరకు అధికారులు తుమ్మపూడిలోనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాధితులకు చికిత్స అందజేస్తున్నారు.




## బిఎస్ఎన్ఎల్ సిమ్ వాడేవారికి అలర్ట్

యూజర్లు బిఎస్ఎన్ఎల్ సిమ్‌లను 4జీకి అప్‌గ్రేడ్ చేసుకోవాలని యాజమాన్యం సూచించింది. దశలవారీగా 4జీని ప్రవేశపెట్టినప్పటికీ కొందరు 2జీ, 3జీ సిమ్‌లే వాడుతున్నారని తెలిపింది. దీనివల్ల వారికి నెట్‌వర్క్ సమస్యలు వస్తున్నాయని పేర్కొంది. సమీపంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్/ రిటైలర్ వద్ద ఐడీ ప్రూఫ్స్ ఇచ్చి ఫ్రీగా కొత్త సిమ్‌లను తీసుకోవచ్చు. మీరు ఉపయోగించే సిమ్ టైప్ తెలుసుకోవడానికి ఫోన్ నుంచి 'సిమ్' అని 54040 నంబర్‌కు మెసేజ్ చేయాలి.

## జరా యాస్మిన్ బోల్డ్ ఫొటోస్

జరా యాస్మిన్ తన తాజా బోల్డ్ ఫోటోషూట్ యొక్క చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది, ఇందులో ఆమె 2 జరా యాస్మిన్ నటి కావాలని కోరుకుంటుంది. ఆమె చాలా బోల్డ్ ఫోటోషూట్‌లు కూడా చేసింది. ఆమె నటించడానికి చాలా ఉత్సాహంగా ఉంది, జారా యాస్మిన్ తన హాట్ మరియు బోల్డ్ చిత్రాలు మరియు వీడియోలను తరచుగా షేర్ చేస్తూ ఉంటుంది.

